# కొత్తమావాస్య

## ఆచార్య యస్వీ జోగారావు

అది కొత్తమావాస్య. అలాంటి కొత్తమావాస్యలు సుబ్బారాయ కవిగారి జీవితంలో అరవై రెండుసార్లు పాతబడ్డాయి. అయితే, ఈ కొత్తమావాస్యలో ఒక విశేషం వుంది. ఆ వేళ ఆయనకు సన్మానం జరిగింది. మరి రెండేళ్ళ కాలాన్ని కసిరి కొసిరితేనేగాని ఆయనకు షష్టిపూర్తి జరగలేదు. అంటే షష్టిపూర్తి సన్మానం ఆయనకు సరిగా షష్టిపూర్తి అయిన నాటికి పాపం సన్మానం చెయ్యడానికెవరూ పట్టించుకోలేదు. ఈ మధ్య ఒకాయన జత పడ్డాడు. ఏదో పూనుకొని అయిందనిపించేశాడు. (ఆయన కవిగారి పెద్ద కొడుకుకి తన కూతుర్ని ఇచ్చుకోవాలనే ఆశతో వున్నాడు.)

ఆ సన్మానం జరిగిన అర్థరాత్రి తన గదిలో ఒంటరిగా తలుపులు బిడాయించుకొని తన పతివ్రత- అవును ఆమె పతివ్రతే- పరపతి అన్నమాట ఎరగదామె. ఛప్పన్న సంవత్సరాల జీవితంలో పాడే జోలపాటలా. నిద్రపోతున్న పిల్లల కది మేలుకొలుపు. నిద్రను వెనక్కు నెట్టి కుర్చీలో కూచున్నారు కవిగారు

గోడ గడియారానికి ముఖాముఖి టేబుల్ మీద దీపం ముందు కరతలామలకమైన కలాన్ని కపోలానికి తాటిస్తూ కాలరుద్రుడై భవిష్యదాశా వీరభద్రుడై ఆలోచనా సుముద్రుడై.

ఆ వేళ పొద్దున్న ఆయనకు బాజాభజంత్రీలతో ఊరేగింపు జరిగింది. హారతిచ్చారు. దండలు వేశారు. వందన తాంబూలాది సత్కారాలు చేశారు. సన్మాన పత్రాలు చదివారు. ఇంటికి వచ్చాక దిష్టికూడా తీశారు. అయితే, పాపం లోలోపల ఏదో అసంతృప్తిగా వుంది ఆయనకు. పది మంది బాలకవులు, బదుగు కవులు ఆ మాటకొస్తే ఆ ఊర కవులంతా ఒక్కొక్క పాదానికి ఒక్కొక్కడు చొప్పున సన్మాన పద్యపాదాలు పట్టుకొని వ్రేళ్లాడిన వాళ్ళు ఒక్కడూ మాట వరసకి ఒక పద్యం లోనూ ఆయన్ని 'మహాకవి' అన్న పాపానపోయారు కాదు. అదీ చింత. ఇదంతా పీటముందు విస్తరిలా దీపం ముందు కాగితం పరిచారు. కలంతో ఏవేవో అక్షరా లభిఘరించారు తొర తొరగా. మహాకవి, మహాకవి అనిపించుకోడాని కిదివరకటిలా పెద్ద కావ్యాలు వ్రాయ కూడదనుకున్నారు. ఆ ప్రయత్న మెలాగూ సాగలేదు గనుక. ఇక సూక్ష్మంలో మోక్షమన్నట్టు కాశీమజిలీ కథల్లో చెప్పినట్టు చిన్న బరిణెలో పెద్ద రాక్షసుడి ప్రాణాల్లా అల్పాక్షరముల అనల్పార్థ రచనగా ఒక పుటకు మించని ఖండికలో తేటగీతిలో ప్రతీ మాట ఒక మంత్రంలా చెప్ప నిశ్చయించుకున్నారు.

కలం తీశారు. ప్రకృతివి కలయజూశారు. కళ్ళను కరదీపికలు చేసుకొని, మూసిన తలుపులు, వేసిన గడియలు, ఆగిన గడియారం, దానిమీద ఇంటావిడ దాచి పెట్టిన సవరం (మరొకావిడకు తిరుపతిలో అయిన క్షవరానికి వికృతి) తన సనాతన బృహత్కావ్యం సాపు ప్రతి అట్టమీద పదహారేళ్ళ వాళ్ళ చిన్నబ్బిగాడు సహజ పాండిత్య ధురీణుడు పికాసో శైలిలో వేసిన అందరూ కలిపి మాసినప్పుడు అసహ్యించుకునే ఎవరికి వారేకాంతంలో ఆమోదరో మంథం చేసుకొనే బొమ్మలూ గట్రా కనిపించాయి. ఇదికాదు ప్రకృతి అనుకొని, కిటికీ తలుపులు తీశారు. వాళ్ళ ఇంటావిడ లేచినట్టు వీచింది గాలి. ఈదురుగాలి. మళ్ళా యథా ప్రకారం కిటికీ మూసివేశారు. గది అంతటా నిశ్శబ్ద నీరసంగా వుంది.



ప్రకృతిగారు వికృతి. ప్రకృతి రహస్యం గురించి, జీవిత పరమార్థం గురించి ఇతఃపూర్వం ఏ మహాకవీ ఊహించలేనంత గొప్పగా వ్రాయాలని ఆయన పూనిక. ఎందుకేనా మంచిదని ఇతఃపూర్వం ప్రకృతి గురించి ఏ మహాకవి ఎలా అన్నాడో నిర్వచనాలు నెమరువేసుకున్నారు. అగ్రగణ్యుడు కాళిదాస మహాకవి అన్న మాటే ముందు స్ఫురణకు వచ్చిందాయనకు—

''మరణం ప్రకృతి శ్శరీరిణాం- వికృతిర్జీవిత ముచ్యతే బుధైః''

''ఇది తగిలిందేమిటి ముందు'' అనుకొని తర్పణం విడిచేసినట్టు దాని వూసు వదిలేసి మిగతా మహాకవుల నిర్వచనాలు జ్ఞప్తికి తెచ్చుకోవడం మొదలెట్టారు. అయితే, ఎందుకోగాని ఒకటీ స్ఫురించలేదు. ఇంతలో నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ఏదో సడి అయింది. ఇంటావిడ లేచిందేమోనని కంగారుపడ్డారు కవిగారు. కాని, పాప మా యిల్లాలు నల్లులను కూడా ఖాతరుచెయ్యకుండా నిశ్చలంగా నిద్రపోతోంది.

గది లోపల ఎవరో మనిషి ప్రవేశించినట్టు సడి. కాని ఎవరూ కనిపించరు. అయినా, తలుపు తడితే పలికినట్టు పరాకుగా అనాలోచితంగా ''ఎవరదీ'' అని ప్రశ్నించారు కవిగారు.

''నే కనపడకపోయినా నా సడి వినిపించిందా నాయనా నీకు''! అయినా నాకు దగ్గరివాడవే?'' అని సమాధానం వచ్చినట్టయింది.

''ఎవరు నువ్వు?''

''ఏం తెలుసుకోవాలని వుందా?''

''అవును. నాకన్నీ తెలుసుకోవాలని వుంటుంది. ప్రకృతం ప్రకృతి రహస్యాలు పరిశోధిస్తున్నాను.''

''ముందు నిన్ను నీవు తెలుసుకొన్నావా?''

''అసలు నువ్వెవరో చెబుదూ ముందు.''

''నీ రాతకి పురిష్టాపును''

''అంటే''

అట్టహాసమే సమాధానం.

''జవాబు చెప్పవేం?''

''ప్రశ్నించకపోయినా జవాబిచ్చే ప్రకృతినే నేను''

''అంటే''

''ఆ ఆ! ఆమెనే నేను.''

''ఇప్పుడు నా దగ్గరికి నువ్వెందుకు వచ్చావు?''

''నీలాంటి భీరువులనప్పుడప్పుడిలా పలకరిస్తూ పోతూ వుంటాను.''

''నేను భీరువునా? మరి పోతావా నన్ను వదిలేసి?''

''ఏం సిద్ధంగా లేవా?''

''ఇలా అడిగించుకొనే అవకాశం లేకపోతే సర్వప్రాణులూ సర్వదా సిద్ధమే మహాప్రస్థానానికి. కాని,

అడిగితే మాత్రం ఎవరూ, ఎప్పుడూ సిద్ధంగా వున్నా మవరు."


"అందుకే భీరువన్నాను. ఇంటా బయటా నువ్వు రోజూ చస్తూనే వున్నావు. ఊరికే నీ శరీరం మాత్రం అందుకు సిద్ధంగా లేదని నీ మనస్సు మరణ వాఙ్మూల మిస్తోంది. అంతే."

"అంతేనా."

"అవును. నీ గయ్యాళి భార్య రోజూ చేసే దాడులకి నువ్వెన్నిసార్లు చస్తే బాగుండుననుకున్నావు కావు గనుక! అయితే, ఆమె దాడికి నీ మనసునేగాని, శరీరాన్ని చంపే శక్తి లేకుండా వుంది. ఇలాటి పరిస్థితిలో కూడా అదే సోక్రటీసులాంటి వాడికయితే మనస్సు పెరుగుతుంది. నీలాంటివాడి విషయంలో చచ్చి వూరుకుంటుంది."

"అయితే ఈ రహస్యం తెలిసినదానివి మా యింటి దాన్నే తీసుకుపోయి ఎందుకు పుణ్యం కట్టుకో కూడదూ!"

"ఆ పని ఎప్పుడో అప్పుడు జరుగుతుంది. మీ మానవుల మధ్యనే ఇన్ని తేడా పాడాలుగాని జగన్మాతకు నాకంతా సమానమే. ఇంతకీ ప్రస్తుతం నీకేమి అభ్యం తరం నాతో రావడానికి?"



"మరేం లేదు. ఈ వచ్చింది నా ఇన్సూరెన్సు గడువు పూర్తికాకుండా వచ్చినా బాగుణ్ను."

"ఇప్పుడయితేనేం? మొన్ననేగా ఇన్సూరెన్సు డబ్బు తెచ్చుకున్నావు."

అవునందుకే ఆగమంటున్నాను. ఇంతవరకు ఇన్సూరెన్సు పేరుచెప్పి ఇలా షష్టిపూర్తి అయి చచ్చింతరువాత బతకడానికి ప్రీమియములు కట్టుకోవలసిన కాలంతో చచ్చాను. ఏదో నేనుండగానే ఈ డబ్బు చేతికందింది. ఇది కాస్త అనుభవించి మరీ చద్దామనుకుంటుంటే అప్పుడే పలకరిస్తున్నావు నువ్వు."

"ఆ డబ్బు నిజంగా నీ అనుభవానికి వస్తుందా? అందులో కొంత ఆ భద్రమ్మగారికి ముట్టచెప్పాలను కోవడం లేదూ నువ్వు."

"అది నిజమేననుకో! అయితే అది నా అనుభవానికే గదా! జీవితంలో ప్రేమకోసం తపించిపోయాను. ఆడదన్నదెవర్తో నన్ను కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. కనీసం జన్మలో ఒక్క ప్రణయ లేఖ చూసిన పాపాన పోలేదు నేను. సుదీర్ఘ సువాసిని కదా ఈవిడన్నా నన్ను ఖాతరు చెయ్యకపోతుందా అనుకున్నాను. అయితే, ఈవిడకి డబ్బుమీద వున్నంత ప్రేమ మరి దేనిమీదా లేదు. ఏం చేస్తాం మరి! పెళ్ళాం మినహా మరో ఆడ దానితో పరిగెడితే కాని అది ప్రేమ కాదనుకున్నాను. ఆవిడ ఇంక రేపోమాపో నన్ను కటాక్షించబోతుంది. ఇప్పుడు తీసుకుపోకు నన్ను."

"కడిపెడు ఆడపిల్లల తండ్రివి. ఇంకా చాలామందికి పెళ్ళి చెయ్యాలి కదా నువ్వు. మధ్య ఆ భద్రమ్మ మొదాన్న కొడతావేమయ్యా డబ్బు, పిల్లలకు పెళ్ళి చేయక."

"పది వేలు ఖర్చు పెట్టి మా పెద్దమ్మాయి పెళ్ళి చేశాను. మా అల్లుడు ఏణ్ణర్థ మాయ మంచం పట్టి మా ఇంట్లోనే వున్నాడు. వాడింక బతికేటట్టు లేదు. పోనీ చావడు. ఇంజనీరింగు చదివాడు కదా అని ఒంటి కట్నమిచ్చి పెళ్ళిచేస్తే సూపర్‌వైజరై కూచున్నాడు. అదీ సరిగా ఏడవలేక ఏదో పెద్ద జబ్బు ఒంటికి తెచ్చుకొని, 'వాళ్ళ వాళ్ళెవరూ లేరని, మధ్య మా ఇల్లు చేరాడు. అయితే, ఇరవై వేలకి ఇన్సూరు చేశాడులే. పోనీ నాకు బదులు వాణ్ణే కటాక్షించి పుణ్యం కట్టుకుందూ!"

"లేదు నీలాంటి వాడినే తీసుకురమ్మని మా ప్రభువ్వారి ఆజ్ఞ."

"ఎవడు జముడా?"

"వికృతిలో మాట్లాడుతావేం? ప్రకృతిలో మాట్లాడు."

"ఇంకా నయం. గిముడనలేదు. అందుకు సంతోషించు."

"నీ ఊహలు దారుణంగా వున్నాయి. చిత్రగుప్తుం వారితో చెప్పి నీకు మంచి శిక్ష సిఫారసు చేయిస్తాను. పోనీ ఆ భద్రమ్మగారు నిన్ను కటాక్షించిన మర్నాడే ఆ రుద్రమ్మగారు నిన్ను తీసుకుపోతుందిలే, వస్తాను."

"ఆ తల్లీ తల్లీ ఆగు! ఒక్క మనవి"

"నేనెక్కడికి పోతాను? నిన్ను తరువాత తీసుకు వెళతానన్నాను గాని నేను నిత్యం నీతోనే వుంటున్నానుగా"

"ఆ! మరేంలేదు. అసలుసంగతి మనవి చేస్తున్నాను. భద్రమ్మ గురించి కాదు నా పట్టింపు. నేనొక మహా కావ్యం వ్రాయాలనుకుంటున్నాను. అది అయ్యేదాకా కాస్త ఓపిక పట్టు"

"మహాకావ్యం వ్రాయలనుకుంటున్నావా! మహా కవి ననిపించుకోవాలనుకుంటున్నావా?"

"పోనీ ఆ రెండోదే అనుకో. మరి దానికి గాను ఒక కావ్యం వ్రాయవద్దూ!"

"మీ దేశంలో ప్రతి గివినీ మహాకవి అనేస్తున్నారే! ఆ సంతర్పణలో మరి నీకేనా ఒక పీట వేశారు కాదు."

"నిజమేననుకో అలాంటి పరిస్థితిలో కూడ నన్ను అనలేదంటే ఆలోచించు"

"సరే మహాకవినని మాటపడ్డాక రమ్మంటావు"

"చిత్తం"

"అసలు నువ్విప్పుడు నన్ను ఆవాహన చేస్తేనే వచ్చాను."

"నేను నిన్నిప్పుడు ఆవాహన చేశానా?"

"అవును. నా గురించే నీ కొత్తమావాస్య మహా కావ్యం వ్రాయాలనుకుంటున్నావు. అర్థంగాక తికమక పడుతున్నావు. ముందు అర్థం చేసుకోడానికి ప్రయత్నం చెయ్యక అర్థమైన వాడిలా దాని గురించి మరొకరికి చెప్పడానికి తయారయ్యావు. ఆ ప్రకృతి పరమార్థం అర్థం అయ్యేదాక నువ్వు వికృతిలోనే వుండు. యముడు గారితో నేను సర్ది చెబుతాన్లే."

"మహా ప్రసాదం."

# తెలుగు కళాసమితి, న్యూజెర్సీ ఆధ్వర్యాన ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక నిర్వహించిన 1987 ప్రభవ ఉగాది మినీ కథల పోటీ ఫలితాలు

## 12 మినీ కథలకు 12 x 300 = రూ.3,600/-

1. "మమ్మీ నాకు అమ్మ కావాలి" -శ్రీ కంచుమర్తి వెంకటేశ్వరరావు, కమలాపురం
2. గోదారిలో దుంగలు -'విపంచి', తాడేపల్లిగూడెం
3. నత్త బ్రతుకే నయం -శ్రీ గిడుగు రాజేశ్వరరావు, హైదరాబాద్
4. ఇంద్రధనుస్సు -శ్రీమతి ఐ. కవిత, అనకాపల్లి
5. ఈ దేశంలో ఆడది -శ్రీమతి జె. స్వర్ణలత, రాజమండ్రి
6. పెద్దత్త -శ్రీమతి ఎం. బాలాత్రిపుర సుందరి, విశాఖపట్టణం
7. క్రోటన్ మొక్కలు -శ్రీ ఉపద్రష్ట సాయి, మద్రాసు
8. స్టీలు వైరాగ్యం -శ్రీమతి బి. జ్యోతి, నాగపూర్
9. మేక మాంసం -శ్రీమతి ఎ. లక్ష్మీదేవి, అనంతపురం
10. ఎక్కడ వీడియో వున్నదో -శ్రీమతి మల్లాది లక్ష్మి, బొంబాయి
11. వుద్యోగం -సంఘమిత్ర, విశాఖపట్నం
12. స్వయంకృతం -శ్రీ దేవవరపు నీలకంఠరావు, మామిడికుదురు

## 6 మినీ కథలకు 6 x 150 = రూ. 900/-

1. భావుకతకు భాష్యం -శ్రీమతి అవధానుల విజయలక్ష్మి, నాగపూర్
2. వేషం -శ్రీ కె.వి.ఎల్.ఎన్. ప్రకాష్, హైదరాబాద్
3. మీ తరం కాదు -శ్రీ కె. గోదావరి శర్మ, కాకినాడ
4. అపరిచిత అతిథి -కుమారి పాటిబండ్ల రజని, తిరువూరు
5. వైరుధ్యం -శ్రీమతి దాసరి శిరీష, హైదరాబాద్
6. బందేబి -శ్రీ వారణాసి ప్రసాదరావు, విజయనగరం

## సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు

1. నుదుటి వ్రాత -శ్రీ రాజనాల అంజనానందం, రామచంద్రపురం
2. అధిక ప్రసంగం -'పైడిపాల', అమలాపురం
3. గార్డియన్ -శ్రీ జాగర్లమూడి సాంబశివరావు, ఒంగోలు
4. అంతరాలు -శ్రీమతి ఉపద్రష్ట కృష్ణప్రియ, విజయనగరం
5. పెళ్ళి శ్రీ పరేష్-ఎన్-దోషి, విజయవాడ
6. పరోపకారి -శ్రీ సంగిరెడ్డి త్రివిక్రమరావు, విశాఖపట్టణం
7. క్షణికం -శ్రీ అరుణ్, నెల్లూరు
8. కోరిక -కుమారి నందివాడ సుబ్బలక్ష్మి, తాడంకి

ఈ పోటీకి సమధికోత్సాహంతో ఆంధ్రదేశంలో రచయితలు, రచయిత్రులు సుమారు 800కు పైగా కథలను పంపించారు. వారందరికీ తెలుగు కళా సమితి తరపున మా కృతజ్ఞతలు. 1987 ప్రభవ ఉగాది శుభాకాంక్షలు. బహుమతి పొందిన కథలలో శైలీ విన్యాసం, వస్తు శిల్పం, భాషా సౌష్ఠవం- వీటికంటె వస్తు వైవిధ్యం ఎక్కువగా వున్నది. చాలామంది పాత విషయాల మీదే రాశారు. ఎంచుకున్న కథలలో వైవిధ్యం కోసం వైవిధ్యంతో పాటు పాఠకులకు ఆనందాన్నివ్వడం దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేసాము. ఈ బహుమతి గ్రహీతలలో చాలా మంది కొత్త రచయితలు, రచయిత్రులు వున్నారు. వారిని మీరు ప్రోత్సహించి ఆశీర్వదించాలి. ఈ బహుమతుల మొత్తం న్యూజెర్సీ తెలుగు కళాసమితి వారు పంపిస్తారు. వారు పంపగానే బహుమతుల మొత్తం రచయితలకు అందజేస్తాము.

బహుమతులు గెలుచుకున్న రచయితలు, రచయిత్రులు తమ పాస్‌పోర్టు సైజు ఫోటో, జీవిత వివరాలతో వెంటనే పంపించవలసినదిగా కోరుతున్నాము.

ఈ మినీకథల పోటీకి న్యాయ నిర్ణేతలుగా శ్రీమతి రావినూతల సువర్నా కన్నన్, శ్రీమతి కాశీవఝుల రమానరసింహం, శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల, శ్రీ ప్రయాగ రామకృష్ణ, శ్రీమతి జొన్నలగడ్డ లలితాదేవి వ్యవహరించారు. వారికి మా కృతజ్ఞతాభివందనాలు.

- ఎడిటర్

# చైత్రగీతి

వసంతంతో చెలిమి చేయ వెంటనే మాకందిస్తై రసాలం
వెంటనే రావోయి చిత్తజుడా జాగేం నీకు విచ్చేయు
సుమ కోమలమైన నీ పాదపద్మాలు కందకుండా
భూదేవి లేతపచ్చని పట్టుపరదా పరిచిందిలే
గాలితో కలిసి నీకు గంధాలు పూయ వేచి వున్నాయి
తెల్లని మల్లెపూలు

నీకు విందు చేయ మధుర మాకంద ఫలాలు
చూస్తున్నాయి ఎదురుతెన్నులు
చిత్ర విచిత్ర వర్ణాలతో నీకు కనువిందు చేయ
సిద్ధమైనాయి సుమ సమూహాలు
నీకు స్వాగత గీతి వినిపింప గున్నమావి గుబురుల్లో
గండు కోయిలలు స్వరాలను సవరించుకుంటున్నాయి
రాగాలు విన్యాసపెట్టాలంటె నీకు కొదువలేదు విచ్చిన
పూలంకు

కానీ ఒకసారి అవనిపై అడుగిడినాక అడుగకోయీ
ఎవ్వరినీ అరక్షణం మంచినీటికయి
ఎందుకైనా మంచిది నీ మిత్రుడు వరుణదేవుని వెంట
బెట్టుకుని
వెంటనే రావోయి చిత్తజుడా జాగేం నీకు విచ్చేయు!

— ఇసుకపల్లి సుజాత

"ఇది వరమనుకుంటున్నావేమో! కాదు. నీ మీద జాలీ కాదు. ఇది నీకు శిక్ష. నీ దారుణమైన ఊహలకు, అజ్ఞానానికి పరిష్కారం. ఇవాళతో సంవత్సరాంతం పై అధికారులకు తగిన కేసులు కొన్ని చూపించాలని మా ప్రభువుగారి ఆదేశం. నువ్వేదో ఇవాల ఘన సన్మానం పొందావు. కవివి, షష్టి పూర్తి అయిపోయింది కదా పనికొస్తావనుకున్నాను. కాని లాభం లేదు. నిన్ను తీసుకు వెళితే ఆయనకు నా మీద కోపం వస్తుంది. అసలు చాలా కాలం క్రితమే నీలో కవిత్వం కాలధర్మం చేసింది. కవిగా నీకుండతగిన వ్యక్తిత్వం లేదు నీ దగ్గర. ప్రేమను నీ గుండె ప్రసవించనేలేదు. కామం కనువిప్పుతోంది. ధనాశ దౌడుతీస్తోంది. ఇందులో పడి నీ జీవుడు కొట్టు కుంటున్నాడు. పరిస్థితులనెదుర్కొనే నిబ్బరం నీ గుండెకు లేదు. అప్పుడు త్రాహి, ద్రాహి అని ఆరాటపడుతావు. నీ అన్వేషణ ప్రారంభం అవుతుంది. సర్వ ప్రకృతిలోనూ కూటస్థమై వెలిగే దివ్య దీధితిని సందర్శిస్తావు. అప్పుడు నువ్వు మహాకావ్యం వ్రాస్తావని చెప్పలేను కాని హాయిగా మరణిస్తావు" అని ఆమె అంతర్ధానమైంది.

కనువిప్పి నిట్టూర్చారు కవిగారు.

భళ్లున తెల్లవారింది. దీపం బావురుమంది.

సుబ్బారాయుల వారింకా కృత్యాద్యవస్థలోనే వున్నారు.

రాయలవారి గంటపు గమనం రాయాణి కంఠస్వర్శ వేగంతో శృతి కలుపలేకపోతుంది. అయినా ఏదో వ్రాసే స్తూనే వున్నారు. జాము ప్రొద్దెక్కింది గాని ఎవరూ కాఫీ తెచ్చి ఇచ్చే జాడ అయినా కనిపించలేదు. వాళ్ల పెద్ద బ్బాయి వచ్చి గడియారానికి కీ ఇచ్చి వెల్లిపోయాడు. అప్పుడు చూసుకున్నారు కాలం ఎంత గడిచిందో, ఎంత గడువున్నదో.

ఇంక రెండు పంక్తులు తరువాయిగా తయారై పోయిందా అల్ప మహాకావ్యం. ఎంత తల పగలకొట్టు కున్నా ఆ రెండు పంక్తులు ఊహ నుండి ఊడిపడటం లేదు. "భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేహః" అని ప్రక్క యింట్లో ఎవరో ఏదో శుభకార్య సందర్భంలో స్వస్తివాచనం చేస్తున్నారు. లేచారు కవిగారు కాలకృత్యా లకు.

అరగంటలో ముక్తసరిగా కొన్ని ముగించుకుని చక్కగా ముస్తాబై ముహూర్తం మించిపోతున్నట్లు బయలుదేరారు వీధిలోకి.

"ఈ ముస్తాబు ఆ భద్రమ్మింటికేనా?" అని సాగదీసింది రాయలవారి దేవేరి.

"ఛీ నోరు మూసుకో" అని కాదు అన్నట్లుగా చీదరించుకుని వీధి మెట్లు దిగి గొడుగు విప్పారు.

పొరిగింటి పుల్లారావు తమ్ముడు సరిగ్గా మెట్ల దగ్గర. తారసిల్లాడు. జంకు జంకుగా వాల్లే వాళ్ళ భద్రమ్మత్త తన కోసమే పంపించిందనుకున్నారు.

ఇంట్లో దూరబోతున్నాడు.



"చేతిలో ఏమిట్రా అది?" అని గద్దించారాయన.

వాడు తలగోక్కుంటూ "మరి.. మరేమోనే... మా అన్నయ్య మామయ్యగారు చూడకుండా కామేవరి కిచ్చేసి రమ్మన్నాడు"

కవిగారు వాడి చేతిలోంచి ఆ వుత్తరం తీసుకున్నారు.

"మీరు చూడకుండా కామేవరి కిచ్చెయ్యండి. మా అన్నయ్య చెప్పాడు" వెళ్ళిపోయాడు వంచి.

వాడి మాట వినిపించుకోకుండా ఆయన ఉత్తరం విప్పి చూశారు. చూద్దురు గదా! వాళ్ళ పెద్దమ్మాయి కామేశ్వరికి పొరుగింటి పుల్లారావు వ్రాసిన ప్రణయలేఖ.

"మైడియర్ కాముడూ!"

ఏమిటి వీడి సాహసం! నా కూతుర్ని ఈ పుల్లిగాడు చనువుగా సంబోధిస్తాడా!

"ప్రస్తుతం మా ఇంట్లో ఈ నీ భృత్యుడు తప్ప మా వాళ్లెవరూ లేరు. పంపు నీళ్ల మిష పెట్టుకుని నువ్వు వెంటనే ఒకసారి రావలెను. ఇవాళ ఉగాది పండుగ. మరిచిపోకు ప్లీజ్!"

ఇదన్నమాట రహస్యం! ఇదప్పుడే రస్తాలో పడ్డదే! నా కళ్ళు కప్పి చాలా రోజులాయి వీళ్లీ నాటకమాడుతున్నారన్నమాట. చెప్తాను వీళ్లపని. చెముడా లెక్కదీసేస్తాను. తోపరేగ్గొట్టేస్తాను.

"షరా"

అబ్బో చివర 'షరా ఒకటి తగిలించాడు!

"ఒక వేళ మామయ్యగారు కాని-"

వరస కలుపుతున్నాడు వెధవాయ. ఏవూరి మామనురా నీకు నేను భడవాయ?

"ఈ సంగతి తెలుసుకుని తెలిసీ తెలియనట్లు ఊరుకుంటే సరేసరి"

తెలిశాక అలా ఊరుకోవలసిన కర్మ కర్మ నాకేం పట్టింది.

"లేక నిన్ను గాని నిలదీసి అడిగితే"

నిలదీసి అడుగుతానా! నిలువునా చీరేస్తానా!

"ఆ భద్రమ్మగారికి-"

మధ్య ఈవిడ వూసెందుకు పెదుతున్నాడిక్కడ?

"పుల్లారావు వేలువిడిచిన మేనల్లుడని,"

ఓహో ఇదో చుట్టరికం కలుపుతున్నాడు వెధవాయ

"అయితే పుల్లారావు డబ్బు పుచ్చుకునే బాపతు కాదనీ-"


అన్నా! వీడికి మా సంగతి తెలిసి పోయిందేమిటి చెప్మా!

"నొక్కి వక్కాణించుము"

అరి వీడింటా బట్టాను! ఎంత బరి తెగించాడు!

"ష్"

ఇదేమిటి! వీళ్ల సంకేతాలు, వీళ్లూనా! అని అడుగు ముందుకు సాగక గొడుగు ముడిచేసి ఇంట్లోకి వచ్చేశారు కవిగారు. వసారాలో బల్ల మంచం మీద వతికిలబడిపోయారు. కాసేపటికి తెప్పరిల్లారు. కారాలు, మిరియాలు నూరడానికి, వాడుగాని కనిపిస్తే పచ్చడి చేసేద్దామనుకుంటున్నారు.




"నాన్నా! ఇందండి ఉగాది పచ్చడి" అని చిన్న గిన్నె, ఏమ్మా తెచ్చి అక్కడ పెట్టేసి వెళ్లిపోయింది కామేశ్వరి.

మొదట ఆమెను మింగేసినంత కోపం వచ్చింది గాని తమాయించుకున్నారు కవిగారు.

తన భార్యనూ, భద్రమ్మనూ, కామేశ్వరినీ, పుల్లా రావునూ, చిన్నబ్బిగాడినీ, తన కవిత్వాన్నీ కలిపి చప్పరిం చేసినట్లు చప్పరించేశారాయన పచ్చడిని పరాకుగా.

ఏం చెయ్యాలో తోచడం లేదాయనకిప్పుడు.

"ఏం? వెనక్కి వచ్చేశారు! డబ్బు తీసుకెళ్ళడంగాని మరచిపోయారా?" అని పలకరిస్తూ పక్కనుంచి అలా ఏస్పాటంగా వెళ్లిపోయింది వారి సతీమణి. ఏన్నేసు ఏన్న సన్మానం జరిగిన రాయలవారికా ఈ అవమానాలు!

ఏదో విశ్వయానికి వచ్చినవారిలా లేచారు కవిగారు.

సరాసరి తన గదిలోకి వెళ్ళబోయి పరాకున పెద్ద బ్బాయి గదిలోకి వెళ్ళారు. అక్కడ వాడు పనిపిల్లకి 'కీ' ఇస్తున్నాడు. తల దించుకుని తన గదిలోకి వెళ్ళి పోయారు. రాత్రంతా సరిగా నిద్రలేదు. మగతగా వుంది. కాని ఆవేళ పొద్దున్న లేచి తాను చూసిన దానికి బుర్ర వేడెక్కి పోయింది. తన ప్రకృతే తన సంతా నంలో మరీ వికృతంగా ప్రతిఫలించి ఇల్లంతా విశృంఖల విహారం చేస్తోందనిపించిందాయనకు.

రాత్రంతా నిద్ర సరిగా లేదు. మగతగా వుంది కాని అయినా సరే ఆవేళ ఉగాది. కావ్యం పూర్తి చేసి మరీ కనుముయ్యాలనుకున్నారు. చరచరా కలం తీసి, ఝళిపించారు. కొత్తమావాస్య మహాకావ్యం ఉగాది సరికి పూర్తి అయితేనే సొగసు. అయింది. పూర్తయింది. అమావాస్య మహాకావ్యం పూర్తయింది.

ఈసారి మరి ప్రయత్నం అక్కర లేకుండానే శేషుడి నాలుకల నుండి ఊడి పడ్డట్లూడి పడ్డాయా పంక్తులు రెండూనూ!

"మృత్యు దేవత నా ప్రియ మిత్రమనుచు
మరచిపోతిని నేనెంత మందమతిని" ●


# తపాల్ మూలముగా చిత్రకళ!



బొమ్మలు చిత్రించుటకును
వర్ణ చిత్రములు చిత్రించు కళను అభ్యసించవలెనా
28 సం॥లుగా మీ అభిమానానికి, శక్తి చాతుర్యానికి

పేరు ప్రసిద్ధి చెందిన "చందును విద్యాలయు"

నుండి తపాల్ మూలముగా తమిళము, ఇంగ్లీషు, మలయాళము, తెలుగు, హిందీ బాషలలో యింటి నుండే మీరు చిత్రములు వేయు సామర్థ్యం, నేర్పు చక్కగా అభ్యసించగలరు.

వివరములకు 90 పైసల స్టాంపుతోపాటు అప్లికేషన్ పంపవలసినది.

విలాసం : చందును చిత్ర విద్యాలయు
C/o చిత్రకొళను (J), 179 సింగన్న వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2.